# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 13 ఏప్రిల్, 2024 | పేజీలు : 05


## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



వివరాలు మెయిన్‌లో

## బిఆర్ఎస్‌ను గెలిపిస్తే బిజెపికి తాకట్టు

### దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ



ప్రజాపక్షం/నర్సాపూర్ : పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే బిజెపి కి తాకట్టు పెడతాడని దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపీ స్థానాల్లో 14 ఎంపీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మెదక్ పార్లమెంటు స్థానంలో బీసీ బిడ్డ నీల ముదిరాజులు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపీ అభ్యర్థిగా పోటీలో నిలిపినందున ఈ ప్రాంతంలోని బీసీలు ఇకపై ముదిరాజులు గెలిపించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే బిజెపి పార్టీకి ఓటు వేసినట్లేనన్నారు మెదక్ పార్లమెంటు నియోజకవర్గంలో అసెంబ్లీ స్థానాల్లో ఎడు అసెంబ్లీ స్థానాలు ఉండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆరు స్థానాల్లో టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఉన్నారని ఒక్క స్థానంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఉన్నందున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నీలం మధును గెలిపిస్తే ఏడు నియోజకవర్గాల్లో అభివృద్ధిని చేసి చూపిస్తాడని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలుపరచలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిందని అన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనను ప్రజలు ఎంపీగా గెలిపిస్తే పార్లమెంటులో చర్చించి అధిక నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. మెదక్ ఎంపీ స్థానం నుంచి కాంగ్రెస్ అధినేత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ గెలుపొంది ప్రధానమంత్రి అయినా ఎంపీ స్థానం నుంచి తను ఎంపీగా నిలబడి అవకాశం దక్కడం నా పూర్వజన్మ సుకృతమని అన్నారు. బీసీ బిడ్డనైన తనను అందరూ ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో మెదక్ ఎంపీగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకు లు మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నిర్మల జయప్రకాశ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మెదక్ పార్లమెంట్ మహిళా ఇంచార్జి సుజాత నాయకులు సువాసిని రెడ్డి, కరుణాకర్ రవీందర్ రెడ్డి , శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, నవీన్ గుప్తా, మల్లేశం, మణిదీప్, అశోక్, రిజ్వాన్, హంసి బాయ్, మణిదీప్, అశోక్, రిజ్వానా పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

### జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య



ప్రజాపక్షం/మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం (డీసీఆర్బీ) లో విధులు నిర్వర్తిస్తూ 60 ఏళ్ళు వయసుకు వచ్చి పోలీస్ శాఖలో సర్వీస్ ను పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందిన హోంగార్డ్ ఆఫీసర్ రామ్ జీ హెచ్.జి1188ని జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పని చేసి పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ పొందిన సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హోంగార్డ్స్ భాస్కర్, ఆర్.ఐ సోములు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఖతం..బిజెపి మైండ్ బ్లాక్



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : బిఆర్ఎస్ ఖతమైంది, కేసీఆర్ మూలకు పడ్డడు, బూర..గీర, పల్లా ..గిల్లా జాంతానయ్, భువనగిరిలో చామల గెలుపు ఖాయం, ఆయన గెలుపులో ప్రతి కార్యకర్త, నాయకుడు బాగస్వామిగా బాధ్యతతో పనిచేయాలని మునుగోడు ఎంఎల్ఎ, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎన్నికల ఇంఛార్జీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంట్ జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సభ శుక్రవారం జనగామలోని ప్రిస్టన్ మైదానంలో జరిగింది. ఈ సన్నాహక సభకు మాజీ ఎంఎల్ఎ, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహించగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జనగామ సభను చూస్తే బూర గాలికి కొట్టుకోకుపోతాడని, జనగామలో పల్లా..గిల్లా జాన్‌తానయ్ అన్నారు. మానవత్వంలో పనిచేసేవాడే లీడర్ అని చామల కిరన్‌కుమార్‌రెడ్డి గత 30 ఏండ్లుగా కష్టపడితే టిక్కెట్టు వచ్చిందని, ఆయనకు ఓటు వేస్తే తనకు వేసినట్టే నన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని, కాంగ్రెస్ పెద్ద కుటుంబం అభిప్రాయబేదాలు ఉంటే నాలుగు గోడల మధ్యనే మాట్లాడుకోవాలన్నారు. ఐక్యమత్యమే మనకు మహాబలం, అందుకే ప్రతి నాయకులు, కార్యకర్త ఐకమత్యంగా ఉండాలని, అప్పులై, ఆగమైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో హామీలు నెరవేరుస్తూ ముందకు సాగుతుందన్నారు. కేసీఆర్ పీడ విరగడ కావడంతో తన లక్ష్యం, ఆశయం నెరవేరింది తెలంగాణలో ప్రజాపాలన మొదలైందన్నారు. భువనగిరి ఇంచార్జీగా తానే ఉన్నానని బిఆర్ఎస్ మనకు పోటీయే కాదు బూర బూరు పీకాలన్నారు. చామలకు వచ్చే మెజార్టీ చూసి బిఆర్ఎస్, బిజెపి నాయకుల మైండ్ బ్లాక్ కావాలని, నెల రోజుల పాటు ప్రతి కార్యకర్తల కష్టపడి పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ నెల 21న చామల కిరన్‌కుమార్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా భువనగిరికి జనగామ నుండి ప్రతి ఇంటికి తాళం వేసి కదలి రావాలని పిలుపునిచ్చారు.

**తాను ఫ్యారాషూట్ కాదు కాంగ్రెస్ నాయకుడిని : చామల కిరన్‌కుమార్‌రెడ్డి**

తనను విదేశాల నుండి వచ్చిన ఫ్యారాషూట్ అంటున్నారు వాళ్లకు ఒకటే చెబుతున్నా తాను కాంగ్రెస్ నాయకుడిని ప్యారాషూట్ కాదన్నారు. బిఆర్ఎస్ వైఫల్యాలను బయటపెట్టి ప్రజలచేత బుద్ధి చెప్పిన వ్యక్తినన్నారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసం కాంగ్రెస్ తెలంగాణ ఇస్తే బిఆర్ఎస్ నాయకులు అప్పనంగా దోచుకున్నారన్నారు.

**చామలకు జనగామలో లక్షా 40వేల ఓట్లు : కొమ్మూరి**

జనగామ నియోజకవర్గం నుండి చామల కిరన్‌కుమార్‌రెడ్డికి లక్షా 40వేల ఓట్లు వేయించే బాధ్యత తనదని డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పల్లాది దొంగ గెలుపని, జనగామలో ఆయనక దొంగ ఓట్ల ఎంఎల్‌ఏగా పేరుందన్నారు. 30వేల ఓట్లు చేర్పించి దొంగ ఓట్లతో గెలిచాడన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ, ఎంఎల్‌సి నాగపురి రాజలింగం, కాంగ్రెస్ నాయకురాలు బాలలక్ష్మి, టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, దేవస్థానం కమిటి ఛైర్మన్ లక్ష్మారెడ్డి, బనుక శివరాజ్‌యాదవ్, మల్లాది పవన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్‌చందర్‌రెడ్డి, మద్దూర్ జడ్‌పిటిసి గిరి కొండల్‌రెడ్డి, జనగామ జడ్‌పిటిసి నిమ్మతి దీపిక, పిఎసిఎస్ ఛైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, వంగాల కళ్యాణి, మల్లారెడ్డి, చెంచారపు బుచ్చిరెడ్డి, లింగాల నర్సిరెడ్డి, బాల్‌రెడ్డి, మేడ శ్రీనివాస్, బడికె ఇందిర వేమళ్ల సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుదాకర్, కంచె రాములు, ఆలేటి సిద్దిరాములు, గొలుసుల దుర్గేష్, దాసరి క్రాంతితో పాటు పాటు వార్డు కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరన్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ నుండి భారీగా కాంగ్రెస్‌లో చేరారు. ఆరుట్ల లోకవంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వెన్నం శ్రీలత, పద్మ, చొల్లేటి వనజారెడ్డితో పాటు సుమారు 50 మంది కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. జనగామ కుర్మ సంఘం ఆధ్వర్యంలో సుమారు వంద మందికి పైగా డోలు వాయిద్యాలతో తరలి వచ్చి కాంగ్రెస్‌లో చేరారు. కుర్మసంఘం అధ్యక్ష కార్యదర్శులు మల్లేశం, వైకుంఠం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి చామల కిరన్‌కుమార్‌రెడ్డి స్వాగతం పలికారు. జనగామ పట్టణంతో పాటు పలు మండలాల నుండి కొందరు నాయకులు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరారు.



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**ప్రజాపక్షం/గీసుకొండ :** గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ పరిధిలోని 16వ డివిజన్ ధర్మారంలో శుక్రవారం జనప్రియ హాస్పిటల్ కాశిబుగ్గ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో రిజియన్ ఛైర్ పర్సన్ అవేర్‌నెస్ ప్రోగ్రాంలో భాగంగా ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందుల పంపిణీ, నేత్ర వైద్య శిబిరం వరంగల్ ధర్మన్ హాస్పిటల్ వారిచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ ఛైర్ పర్సన్ రాజేష్, జోన్ ఛైర్మన్ కరుణాకర్, స్థానిక కార్పోరేటర్ సుంకరి మనీష శివకుమార్, క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంపత్‌కుమార్, ఉపాధ్యక్షుడు రమేశ్, సెక్రటరీ భద్రయ్య, కోశాధికారి మురళీధర్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకేపీ, వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని తహసీల్దారు చల్ల ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెగడపల్లి, వంగపహాడ్, బైరంపల్లి, సిద్దాపురం, మల్లారెడ్డిపల్లి, సూదనపల్లి, ముచ్చర్ల, పెంబర్తి గ్రామాల్లో జరుగుతన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దారు పరిశీలించి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటుచేసిన మౌళిక వసతులను పర్యవేక్షించారు. వీరి వెంట మండల అదనపు ఆర్ఐ కుమారస్వామి, వంగపహాడ్ పీఏసీఎస్ ఛైర్మన్ మేర్గు రాజేష్‌గౌడ్, వైస్ ఛైర్మన్ జూలూరు రాజ్‌కుమార్, డైరెక్టర్లు సంబంధిత గ్రామానికి చెందిన ఏఈఓలు రైతులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని విడే ప్రసక్తే లేదు




**ప్రజాపక్షం/రాయపర్తి :** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కష్ట పడి పని చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మునావ నరసింహ నాయక్ అన్నారు. తాము పార్టీ మారుతున్నట్లు కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని అయితే తాము పార్టీ మారే ప్రసక్తే లేదని వారు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు బిఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అని,రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి నేటికీ నిదర్శనం అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల లో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం కష్టబడి పనిచేస్తామని అన్నారు. కార్యకర్తలు ఎవరు అపోహలకు పోయి పార్టీ మారె ఆలోచన లకు దూరంగా ఉండాలని అన్నారు.

# రాష్ట్ర కమిటీకి ఎన్నికైన కెయు ఉద్యోగులు



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాక్ పేరుతో నూతనంగా రాష్ట్ర కమిటీని ఏర్పాటుచేసుకున్నామని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలోని పలు విశ్వ విద్యాలయాల కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో శుక్రవారం ఉస్మానియా విశ్వ విద్యాలయంలోని సెంట్రల్ లైబ్రరీలో సమావేశం నిర్వహించుకున్నామని ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒక సంఘం ఉంటేనే తెలంగాణలోని విశ్వ విద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఏకాభిప్రాయం రావడంతో అన్ని విశ్వ విద్యాలయాలకు ప్రాతినిద్యం కల్పిస్తూ పై కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలనే ఏకైక డిమాండ్‌తో మాత్రమే ముందుకు సాగాలని నిర్ణయించినట్లు తెలిపారు. కాకతీయ విశ్వ విద్యాలయం నుంచి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శిగా రాయికంటి సురేష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా నాగుల శివప్రసాద్, డాక్టర్ శాగంటి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా సంగాల రాజమౌళి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా దయాకర్, డాక్టర్ సుదయ్యలను రాష్ట్ర కమిటీకి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ప్రజల మనిషి ఎండి జహంగీర్



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న, ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే గొంతుగా ఉన్న భువనగిరి పార్లమెంటు సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు సుంచు విజేందర్ కోరారు. శుక్రవారం సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని గోపాల్‌నగర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా సీపీఎం పార్టీలో పనిచేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ తాగునీరు,సాగునీరు,మూసీ నదిని ప్రక్షాళన చేయాలని, అనేక ఉద్యమాలు, పాదయాత్రలు నిర్వహించిన గొప్ప నాయకుడు జహంగీర్ అన్నారు. సీపీఎం పార్టీ పోరాటాల ఫలితంగా పేదలకు భూములు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టారన్నారు. నేడు ప్రజలు వాటిని అనుభవిస్తున్నారన్నార. కావున జహంగీర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటి సభ్యులు రామగళ్ల అశోక్, మండల నాయకులు పర్వతం నరసింహులు, కంత్రి ఐలయ్య, ఉమా కవిత, వరలక్ష్మి , లక్ష్మి ,వసంత, విజయ పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండల కేంద్ర శివారులో క్రీస్తు శకం 17వ శతాబ్దంలో మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్, అసఫ్ జాహీ వంశస్తుల పరిపాలనలో నిర్మితమైన చారిత్రక మసీద్‌ఏభాగ్యనగర్ (విద్యానగర్ మసీద్) లో మసీదుఏనూర్ సదర్ సాహెబ్ మహమ్మద్ హుస్సేన్, ఇమాం సాహెబ్ మహమ్మద్ ఇర్ఫాన్ ఆలం ఆధ్వర్యంలో ఈద్‌ఉల్‌ఫితర్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మత గురువు ఇర్ఫాన్ ఆలం ఖుద్బా ప్రసంగం చేసి, ముస్లిం సోదరులకు ఇస్లాం మత పవిత్ర గ్రంథం ఖురాన్ బోధనలు, విశ్వ మానవాళి ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఆచరించిన పద్ధతులను, ప్రపంచ శాంతి కోసం ముస్లిం సోదరులు చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మహమ్మద్ భాషా మియా, అబ్దుల్ రెహమాన్, నయీమ్, ఇక్బాల్, రజాక్ పాషా, షేక్ రఫీక్, మహమ్మద్ అఫ్సర్ పాషా, చాంద్ పాషా, షకీల్, రహీముద్దీన్, మైనోద్దీన్, అక్బర్, యాకుబ్ పాషా, షబ్బీర్, యాసీన్, యూసూఫ్, రియాజుద్దీన్, సాదిక్ పాషా, మన్సూర్, సాహెబ్ హుస్సేన్, బషీరుద్దీన్ బాబు ఖాన్, అజ్గర్, ఉస్మాన్, లాలూ మియా తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు జరపాలి



### జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

**ప్రజాపక్షం/రాయపర్తి :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు జరపాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పెరికేడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు నాణ్యమైన దాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని అన్నారు. తేమ శాతం 17 కంటే తక్కువగా ఉంటే, వెంటనే కాంటాలు పెట్టి, ట్రాన్స్ పోర్ట్ చేసి, ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు డబ్బులు వచ్చే విధంగా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి, డిఎంఓ సంధ్యారాణి, డిసిఎస్ఓ శివప్రసాద్ రెడ్డి, తహాసిల్దార్ శ్రీనివాస్, డిపిఎం భవాని, ఏపిఎం సుధాకర్, సీసీలు దేవేంద్ర, అనిత, యాదగిరి, విఓఏ లు రమాదేవి, మంగమ్మ, దివ్య, పుష్ప, శ్రీలత, కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## కోదండ రామచంద్రస్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఇనుగాల



**ప్రజాపక్షం/సంగెం :** 17వ డివిజన్ గాడెపల్లి గ్రామంలోని కోదండ రామచంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూతనంగా నిర్మించిన కోదండ రామ చంద్రస్వామి ఆశీస్సులు ప్రజలకు ఉండాలన్నారు. మూడు రోజుల పాటు పండుగ జరుగుతుందన్నారు. ఆలయ కమిటీకి అన్ని రకాలుగా సహకారం అందిస్తామని కార్పోరేటర్ అద్దె బాబు అన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/వేలేరు :** మండలంలో రంజాన్ పండుగవేడుకలను ముస్లీం సోదరులు చిన్నాపెద్దాఅనే బేధాభిప్రాయాలు లేకుండా భక్తి శ్రద్దలతో మండలకేంద్రం శివారులోని దర్గావద్ద ప్రార్దనలు నిర్వహించారు,పరస్పరం ఈద్‌ముబారక్‌లతో ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈసంధర్భంగా కులపెద్దలు ఎండి అంకుశావలి,ఎండి హఫీజ్ మాట్లాడుతూ మానవసేవ అత్యున్నతమైనదని చాటిచేప్పే రంజాన్ పండుగ లౌకికి వాదానికి,మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని ఖురాన్‌ను అత్యంతపవిత్ర గ్రంధంగా భావించి ఈరంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు,క్రమశిక్షణతో కూడిన ప్రార్దనలు ఎంతోపవిత్రంగా నిర్వహిస్తారని రంజాన్ పర్వదినంనాడు జకాత్ ఫిత్రా పేరుతో పేదలకు ధానధర్మాలు చేస్తారని తెలిపారు కార్యక్రమంలో మండలంలోని వివిధగ్రామాల ముస్లీంలు మతపెద్దలు,యువకులు తదితరలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యానికి మద్దతు ధర వస్తుందని మండల వ్యవసాయశాఖ అధికారి విద్యాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొన్నె, బచ్చన్నపేట, కేసిరెడ్డిపల్లి, పోచన్నపేట, నాగిరెడ్డిపల్లి, మన్సాన్‌పల్లి, కట్కూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలలో ధాన్యానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను వ్యవసాయశాఖ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను ఆశ్రయిస్తే మద్దతుధర కాకుండా తూకంలో కూడా రైతులకు నష్టం జరుగుతుందన్నారు. వరి తేమశాతం 17గా ఉండాలని, మిగతా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమాలలో వ్యవసాయశాఖ విస్తరణ అధికారులు, సొసైటీ సీఈవో బాలస్వామి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయం... చదివే ఒక ఆయుధం



**ప్రజాపక్షం/కమలాపూర్ :** మహాత్మ జ్యోతిబాపూలే ఆశయం కుల, మత వివక్షత లేకుండా ప్రతి ఒక్కరికి చదివే ఒక ఆయుధంగా పనిచేస్తుందని తెలిపిన సంఘ సంస్కర్త జ్యోతిబాపూలే అని కమలాపూర్ సిఐ హరికృష్ణ, ఎంజెపి పాఠశాల ప్రిన్సిపాల్ ఓ. మల్లయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతి రావు పూలే 198 వ జయంతిని పురస్కరించుకొని ఎంజెపి పాఠశాల విద్యార్థులచే ఎన్‌సిసి, ఎన్‌జిసి ఆధ్వర్యంలో కమలాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ర్యాలీని సిఐ హరికృష్ణ ప్రారంభించారు. ఎంజెపి పాఠశాల నుంచి స్థానిక రామాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోని దేశానికి, యువతరానికి ఉపయోగపడే నాయకులను ఎన్నుకోవాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా పాలకులు తీసుకునే నిర్ణయాలు ఉండాలని తెలిపారు. అప్పుడే దేశం గర్వపడేలా ఉంటుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి రక్షించాలన్నారు. అంతేకాకుండా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువుపై పట్టు బిగించి లక్ష్యసాధనకు కృషి చేయాలని సిఐ విద్యార్థులకు సూచించారు. ఈ ర్యాలీలో ఎస్ఐ వీరభద్రం, ఏటిపి కంపెల్లి రవి, డిప్యూటి వార్డెన్ రమేష్, ఏఎన్ఓ విజయ్, ఉపాధ్యాయులు రజిత, దీప, అశోక్, నాగరాజు, వెంకటేష్, చంటి, రమేష్, శ్రీశైలం, బిక్షపతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని ఓడించి... వామపక్ష,లౌకిక శక్తులను గెలిపించాలి...

**ప్రజాపక్షం/వరంగల్ :** బిజెపిని ఓండించి, వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాలని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు నాగయ్య అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటి ఆధ్వర్యంలో వరంగల్ ఉర్సు గుట్టలోని సిపిఎం ఆఫీస్‌లో జిల్లా కార్యవర్గ సభ్యులు రత్నమాల అధ్యక్షతన జిల్లా విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, ఎంఎస్‌పి ఇస్తామని, నిరుద్యోగులకు ప్రతి యేటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుతానని, విదేశాలలో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి భారతదేశంలోని పెద్దలందరికి 15లక్షల ఉచితంగా వారి బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేస్తామని, దేశంలో అవినీతి లేకుండా చూస్తానని వాగ్దానాలు ఇచ్చారన్నారు. పది సంవత్సరాల కాలంలో విదేశాలలో ఉన్న నల్లధనాన్ని వెలికి తెచ్చింది లేదు. పేద ప్రజల అకౌంట్‌లలో జమ చేసింది లేదన్నారు. ఇప్పటి వరకు 20 కోట్ల ఉద్యోగాలు కల్పించాల్సి ఉండగా వేలాది ఉద్యోగాలు కూడా బిజెపి ప్రభుత్వాం కల్పించలేకపోయిందన్నారు. వ్యవసాయ రంగానికి చేయూతనియాల్సిందిపోయి కార్పోరేటీకరణ చేయడం కోసం మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తే దానికి సంవత్సర కాలంగా సుమారు 750మంది రైతులు ప్రాణత్యాగం చేసి వేలాది మంది రైతులుఉద్యమాలు చేస్తే పటిటచుకున్న పాపానపోలేదని విమర్శించారు. కులాల పేరు, మతాల పేరుతోటి రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ మనువాదాన్ని తీసుకొచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నటువంటి బిజెపిని



ఓడించి భారత రాజ్యాంగాన్ని మనువాదుల చేతుల నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు, ముక్కెర రామస్వామి, భూక్య సమ్మయ్య, ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటి సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయసంకల్పయాత్రను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/నర్సంపేట :** భారతీయ జనతాపార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ ఆధ్వర్యంలో నేడు (శనివారం) జరిగే పోలింగ్ బూత్ విజయ సంకల్ప సభ విజయవంతం చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు శీలం రాంబాబు కోరారు. నర్సంపేట పట్టణంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్‌లో జరిగే విజయసంకల్ప సభకు పట్టణంలోని బూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, బూత్ కమిటి సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాంనాయక్‌ను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు గుడిపూడి రాధాకృష్ణ, కొంపెల్లి రాజు, గూడూరు సందీప్, కూనమల్ల పృథ్వీరాజ్, రవీందర్ సింగ్, పొదిళ్ల రాంచంద్రు, మల్యాల సాంబమూర్తి, శివాంజన్ సింగ్, నరేందర్, నాగరాజు, కందికొండ ప్రభాకర్, విజయ్ సింగ్, చేను నరేష్, భవాని శంకర్, సప్తగిరి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన శ్రీనివాస్



**ప్రజాపక్షం/గజ్వేల్ :** బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు వివిధ కారణాలతో మృతిచెందగా, శుక్రవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శించి ఓదార్చడంతోపాటు ఆర్థిక సహాయం అందజేశారు. రిమ్మనగూడకు చెందిన శివగల్ల రాంచంద్రం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోగా, తాము అండగా ఉంటామని భరోసా కల్పించి ఆర్థిక సహాయం అందించారు. అలాగే అదే గ్రామానికి చెందిన పంజాల రాములు అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేస్తూ ఆర్థిక సహాయం అందించి వారికి మానోధైర్యం కలిపించారు. ఆయన వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు కనకయ్య, నాయకులు మురళి, బాల్ రాజు గౌడ్, శ్రీనివాస్, సాయి తేజ, బాబు, రవి తదితరులు ఉన్నారు.

## రాజకీయాల్లో విలువలకు తిలోదకాలు ఇచ్చిన పాలక పార్టీలు




**ప్రజాపక్షం/వరంగల్ :** రాజకీయాల్లో విలువలకు తిలోదకాలు ఇచ్చిన పాలక పార్టీలకు ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలని ఎంసిపిఐ(యూ) పోలిట్‌బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఎంసిపిఐ(యూ), బిఎల్‌ఎఫ్ సంయుక్త వరంగల్ పార్లమెంటరీ స్థాయి సమావేశం పార్లమెంట్ కన్వీనర్ నర్రా ప్రతాప్ అధ్యక్షతన ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలంటే ప్రజలకు సేవ చేయడం మరిచి రాజకీయాలంటే ప్రజలకు సేవ చేయడం మరిచి రాజకీయాలను వ్యాపారంగా మార్చివేశారని, ఎన్నికల్లో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కొలగొట్టిన వారే ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోని గెలిచే ప్రయత్నం చేస్తూ గెలిచాక ఓట్లు వేసిన ప్రజలను దోచుకుతింటూ తరగని ఆస్తులను వెనకేసుకుంటున్నారని, ఈక్రమంలో పేద మద్యతరగతిప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు లోనవుతూ జీవిస్తున్నారి ఆకర్షణీయమైన పథకాలతో నోట్లతో ఓటర్లను ప్రభావితం చేస్తూ ప్రజలందరికి చెందాల్సిన సహజ సంపదను కొద్దిమందికి కట్టబెడుతూ పబ్బం గడుపుకుంటున్నారని, అందుకు ఉదాహరణ బిజెపి, కాంగ్రెస్, టిఆర్‌ఎస్ లాంటి పార్టీలని, ఇలాంటి పాలక పార్టీలకు బుద్దిచెప్పాలని సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంసిపిఐ(యూ) వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమకారిణి మాస్ సావిత్రి బరిలో నిలుస్తున్నారని, ప్రజలందరూ ఆదరించి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, వరంగల్ పార్లమెంటరీ అభ్యర్థి మాస్ సావిత్రి, కేంద్ర కమిటి సభ్యులు గోనె కుమారస్వామి, రాష్ట్ర కమిటిసభ్యులు నీల రవీందర్, గడ్డం నాగార్జున, బిఎల్‌ఎఫ్ జిల్లా నాయకులు వంగల రాగసుధ, సుంచు జగదీశ్వర్, ఐతమ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయ్యాలి



నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

**ప్రజాపక్షం/నల్లబెల్లి :** గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం మంజురి చేసిన బిటి రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రోడ్లు మంజురైన గ్రామస్తులు గులాభి పూవ్వులతో రోడ్లపై నిరసన వ్యక్తం చేశారు . శుక్రవారం మండలంలోని ముచ్చింపులతండ ,రంగాపురం ,ముచ్చింపుల ,దస్తగిరిపల్లె ,అర్షనపల్లి ,నాగరాజ్‌పల్లి ,మామిండ్లవీరయ్యపల్లి ,పంతులుపల్లి ,చిన్నతండ గ్రామాల్లో ప్రజలు స్వచ్చందంగా పూలతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు . నర్సంపేట మాజీ ఎంఎల్‌ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక జీవోలతో గ్రామాలను అభివృద్ధి చేసేందుకు బిటి రోడ్లు వేయుటకు నిధులను తీసుకు వస్తే కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం టెండర్లను రద్ధు చేయడ పట్ల ప్రజలు బాహటంగా విమర్శలు చేస్తున్నారు . ఎండా కాలంలో చేయలేని పనులు ఇంక ఎప్పుడు చేస్తారని ప్రజలు విమర్శిస్తున్నారు . వెంటనే నల్లబెల్లి మండలంలో మంజురైన జీవోఎంస్ నంబర్ 242తో పాటు 447 జీవోలలో మంజురైన 20 కోట్లా 9 లక్షల రూపాయల నిధులను నాటి మాజీ ఎంఎల్‌ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి తీసుకు వచ్చి పనులను ప్రారంభింస్తే నేడు ఎంఎల్‌ఎ దొంతి మాధవరెడ్డి రోడ్ల పనులను నిలిపి వేయడం పట్ల బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు . గ్రామాల్లో మొదలైన బిటి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి ప్రజల సౌకర్యలను మెరుగు పర్చాలని ప్రజలు కోరుతున్నారు . ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్ ,మాజీ సర్పంచులు గోనే శ్రీదేవి ,అమరేంధర్ ,కూస కొంరెల్లి, కిషోర్ పాల్గోన్నారు.

## తాడిచెర్ల గ్రంథాలయానికి మహనీయుల జీవిత చరిత్ర గ్రంథాలు అందజేత



**ప్రజాపక్షం/మల్హర్ :** స్వచ్ఛంద సేవలందించడమే అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటి రిజిస్ట్రేషన్ నెంబర్ 542 లక్ష్యమని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బండి రాజయ్య, కాళేశ్వరం జోనల్ ఏవైయు అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ అన్నారు. అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని గ్రంథలాయనికి బహుజన వారియర్స్, రమాబాయి అంబెడ్కర్, సావిత్రి బాయి పూలే,మసి మెరుపు, బారత రాజ్యగం, ఓబీసీలకు అంబెడ్కర్ కంట్రీభూషణ్, మహోన్నత బారతీయుడు తదితర మహనీయుల జీవిత చరిత్ర గ్రంథాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మహనీయుల జీవిత చరిత్ర గ్రంథాలు ఇంటింటా అందజేయడం, పేద విద్యార్థులకు ఆర్థికంగా విద్యను ప్రోత్సహించడం, మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయడం, వారి జయంతి, వర్ధంతి ఉత్సవాలు నిర్వహించడం, పే బ్యాక్ థి సొసైటీ ద్వారా స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడమే సొసైటీ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యుఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్, ఏవైయు కార్యదర్శి గుగ్గిళ్ల రాజ్ కుమార్, ఏడబ్ల్యుఎస్ సభ్యుడు రావుల మొగిలి, సొసైటీ సోషల్ మీడియా ఇంచార్జి బిర్నేని అఖిల్, తాడిచెర్ల గ్రంథాలయం నిర్వాహకులు ప్రభాకర్, పవన్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నేటి యువత నడవాలి



**ప్రజాపక్షం/హత్నూర :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నేటి యువత నడవాలని అందుకు జయంతి వేడుకలను బహుజన సంఘాల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని బీఎస్పీ హత్నూర మండల అధ్యక్షుడు పవన్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని దౌల్తాబాద్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారతరత్న ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రతి గ్రామంలో బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 14న ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి భారతదేశానికి దిక్సూచి అయినటువంటి బాబాసాహెబ్ అంటరానితనం మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి అని, దేశంలో ఉన్న ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించాలని ఆలోచన చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి త్యాగాన్ని స్మరించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరులపై ఉందని గుర్తు చేశారు. ప్రతి యువత ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయా సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/మల్హర్ :** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సందర్భంగా నేడు మంథనిలో జరిగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి అందరు పాల్గొని విజయవంతం చేయాలని భూపాల్ పల్లి జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండు రమేష్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి ప్రధాన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ కీర్తిశేషులు దుద్దిల్ల శ్రీపాదరావు వర్ధంతి సభను విజయవంతం చేయాలన్నారు. అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించేందుకు కార్యకర్తల సమావేశంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు,యూత్ కాంగ్రెస్, దళిత కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## బూత్ అధ్యక్షుల సమ్మేళనానికి బిజెపి శ్రేణులు

**ప్రజాపక్షం/పాలకుర్తి :** వరంగల్‌ల జరిగే పార్లమెంట్ బూత్ అధ్యక్షుల సమ్మేళనానికి పాలకుర్తి మండల అధ్యక్షుడు దుంపల సంపత్ ఆధ్వర్యంలో బాజాపా శ్రేణులు శుక్రవారం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ జిలా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి రమేష్‌ని గెలిపించి మోదీకి బహుమతిగా పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి మారం రవికుమార్, నిరంజన్‌రెడ్డి, పెనుగొండ సోమేశ్వర్, యాదగిరి, కాంతమ్మ, రామారావు, వెంకన్న, మహేందర్, అనిల్, మహేష్, పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, సమ్మయ్యచారి, మహేందర్, ఎల్లయ్య, సోమేష్, శ్రీనివాస్, నరేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లపై కేసు నమోదు

**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ మండలంలోని భీంపల్లి గ్రామానికి చెందిన రవి, బిక్షపతి, కుమారస్వామి, జైపాల్, వెంకటేష్, కుమారస్వామి అనే ఆరుగురు వ్యక్తులు భీంపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతుండగా సమాచారం మేరకు కమలాపూర్ సిఐ పోలీస్ సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రూ. 10,300 నగదు, ఐదు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... జూదం ఆడడం వలన అనేక కుటుంబాలు రోడ్డున పడతాయని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వీరభద్ర రావు, కానిస్టేబుల్ సుధాకర్, కుమారస్వామి, మోహన్, ఉదయ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మనువాదాన్ని ఓడిద్దాం..రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : మనిషిని మనిషిగా చూడకుండా నిరాకరించిన మనువాదాన్ని ఓడించి ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక ఆర్థిక, రాజకీయ న్యాయన్ని అందిస్తున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకొవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. డిబిఎఫ్ అధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమ సదస్సు శుక్రవారం మెదక్ లోని కేవల్ కిషన్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ మహనీయులైన పూలే,అంబేద్కర్, జగ్ జీవన్ రామ్ ల జయంతిల మహోత్సవం సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమాన్ని చెపట్టమని శంకర్ తెలిపారు. విద్య, ఉద్యోగం, ఆస్తులు,సంపదలను రాజకీయ అధికారాన్ని అణగారిన వర్గాలకు మనువాదం దూరం చేసిందన్నారు. మానవ హక్కులను అందించిన రాజ్యాంగాన్ని 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని పదె పదె ప్రకటిస్తున్న కేంద్ర మంత్రుల కుట్రలను అర్థము చెసుకొని రానున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించుకొవాలన్నారు. ఈ గత పదెళ్ళు గా మోడి ఇచ్చిన ఎ హమిని నేరవెర్చలేదన్నారు.అలాగే మెదక్ పట్టణంలో ముందుగా ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తీసివేసి ఇప్పటివరకు పునర్నాపించకుండా ఉండడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే మెదక్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ



కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేశం, దళిత నేతలు రామస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు బాల్ రాజు, బీసీ సంఘం నాయకులు మొహన్, సంజివ్, ఇసాక్, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మకొండ దయా సాగర్, జర్నలిస్టు నాగరాజు, రాయిన్ పల్లి నీరుడు నర్సింలు, పొషయ్య,కుమార్,ప్రభు, నరేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రచార రథం ప్రారంభం



ప్రజాపక్షం/శివ్వంపేట : బీఆర్ఎస్ ఎంపీ ఎన్నికల ప్రచార రథాన్ని శుక్రవారం మండలంలోని దంతాన్ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామగ్రామాన ఎంపీ ఎన్నికల ప్రచార రథం తిరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, వాటిని ప్రజలకు వివరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా నిలువునా మోసం చేస్తుందని, బీఆర్ఎస్ నాయకులందరం ప్రజలను కలుపుకొని కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు లావణ్యామాధవరెడ్డి, మాజీ సర్పంచ్‌లు కన్నారం దుర్గేశ్, పూల అర్జున్, చెన్నానాయక్, మాజీ ఎంపీటీసీ ఇందిరశ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు లాయక్, యాదాగౌడ్, మహేందర్‌రెడ్డి, జగన్‌రెడ్డి, నర్సింలు యాదవ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌పార్టీలు దళితులను మోసం చేశాయ్



ప్రజాపక్షం/పాలకుర్తి: కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దళితులను ఓట్ల కోసం వాడుకొని మోసం చేశాయని ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకుడు మందకుమార్, రాష్ట్ర నాయకులు చెరిపెల్లి యాదగిరి స్వామిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంఆర్‌పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హాజరై మాట్లాడుతూ ఈనెల 15న ఎంఆర్‌పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పరకాలలో జరిగే వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఏర్పాటుచేసే సమన్వయ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి మందకృష్ణ మాదిగ హాజరవుతారన్నారు. వచ్చే ఎన్నికల్లో వరంగల్ బీజేపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు జగడం నరేష్, దండు రామచంద్రం, నరసింహ, కుమార్,సంపత్, యాదగిరి, నాయకులు ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జడ్జీ మాదవికి న్యాయవాదుల వార్షికోత్సవ ఆహ్వానం

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి : సంగారెడ్డి బార్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరు అద్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆద్వర్యంలో నూతనంగా బాద్యతలు స్వీకరించిన సంగారెడ్డి గౌరవ పోర్ట్ పోలియో జడ్జీ మాదవిని కలిసి అభినందనలు తెలిపారు. వీరు 19వ తేదీన నిర్ణయించిన న్యాయవాదుల వార్షికోత్సవ విందుకు జడ్జీ మాదవిని ఆహ్వానించారు. అంతేకాకుండ జేసిజె కోర్టు మంజురుకై వినతి పత్రం సమర్పించారు. న్యాయమూర్తి సానుకూలంగా స్పందించి న్యాయవాదుల సమసయలు పరిష్కరానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా లకోర్టు బార్ అసోసియేషన్ అద్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులు సూర్ రెడ్డి ,అంబరీష్ ,రమేష్, అశోక్, అంజనేయులు ,లలిత , మాదవి, వీర మహేందర్ నిజామోద్దీన్ ,జ్ఞానోభా, పెంటయ్య, రమాదేవి, వినోద్ కుమార్, విజయ్‌లు పాల్గొన్నారు.

## క్రిమి సంహారక మందు సేవించి వృద్ధురాలు మృతి..



ప్రజాపక్షం/బెజ్జంకి : క్రిమి సంహారక మందు సేవించి వృద్దురాలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఇట్టిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇట్టిరెడ్డి కాంతవ్వ (85) గత కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతూ మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు సేవించగా గమనించిన కుటుంబ సభ్యులు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది.మృతుడి కుమారుదు ఇట్టిరెడ్డి బాల్ రెడ్డి ఇచ్చిన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణా రెడ్డి తెలిపారు.

## గెలిపే లక్ష్యంగా పని చేయాలి



ప్రజాపక్షం/జఫర్గడ్ : జఫర్గడ్ పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు శాసకుల కృషి చేయాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం టిఆర్ఎస్ పార్లమెంట్ ఆత్మీయ సమావేశం మార్కెట్ డైరెక్టర్ వరుణ్ ఆధ్వర్యంలో తమ్మడపల్లి జి, ఓబులాపూర్, ముగ్దుమ్ తండా, శంకర్ తండా, రేగడి తండా టిఆర్ఎస్ కార్యకర్తల పార్లమెంట్ ఎన్నికల కార్యాచరణకై ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్మెట జడ్పిటిసి మాలోతు శ్రీనివాస్ నాయక్, నర్మెట సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రామిని శివరాజ్, నర్మెట మండల ఉపాధ్యక్షుడు పిట్టల రాజు, నాయకులు అరిగేల శ్రీరామ్, హరికృష్ణ మరియు గ్రామ ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ డాక్టర్ తాటికొండ రాజయ్య కి పార్లమెంటు టికెట్ కేటాయించాలని కోరడం జరిగినది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తెలంగాణ జెండా పట్టుకుని, ప్రస్తుతం మోసపోయిన రాజకీయాలకు బలి అయినందున, ప్రస్తుత పార్లమెంటు అభ్యర్థిగా రాజయ్య గారిని కేటాయించాలని, కడియం శ్రీహరి గారి మోసాలను ఎండగట్టాలని ఏకగ్రీవంగా ప్రజలందరూ కోరడం జరిగినది. టిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ ఆశించి ఎమ్మెల్యేగా గెలుపొంది. పలు పదవులు అనుభవించి, కూతురికి కూడా పార్లమెంటు టికెట్ నిర్ణయించిన తర్వాత మరల కాంగ్రెస్ లోకి వెళ్లి మోసం చేసిన కడియం శ్రీహరి కి తగిన బుద్ధి గుణపాఠం చెప్పి మరల తెలంగాణ జెండాను మాదిగల అస్తిత్వాన్ని కాపాడడం కోసం టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు.

## ఈ ప్రభుత్వమైనా నన్ను ఆదుకుంటుందా...

ఈ గుడిసెకు జీరో కరెంటు బిల్లు రాదా?

నా కొడుకు పిచ్చోడికి పింఛన్ వస్తుందా



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల కేంద్రంగా ఎస్సీ కాలనీలోని ఎస్సీ మాదిగ గరుగుల దుబ్బవ్వ యదార్ధ గా ఈ అవ్వకు నిలువ నీడ లేదు చిన్న గుడిసె వంగి లోపలికి పోయే దర్వాజా అయినా కరెంటు మీటర్ ఉన్నది. నిన్న నెలకు బిల్లు కూడా చెల్లిస్తుంది గత ప్రభుత్వం ఒక్క బుగ్గ ఉన్న ఇల్లుకు బిల్లులు చెల్లించలేదు అయినా ఈ అవ్వ బిల్లులు చెల్లించింది. గత ప్రభుత్వంలో ఇల్లు ఇస్తామని ఎన్నోసార్లు చెప్పిన మాటలు మాటలు గాని మిగిలాయి. ఒక్కగానొక్క కొడుకు పేరు గరువుల బాబు 40 సంవత్సరాలు మతిస్థిమితం లేదు. ఇతనికి కూడా పింఛన్ రాదు దుబ్బవ్వ మాట్లాడుతూ ఒకరు ఒకరు ఇండ్లలో రెండు మూడు పింఛన్లు వస్తున్నాయి కానీ నా కొడుకైన పిచ్చోడికి పింఛని రావడం లేదు గుడిసె గత 15 రోజుల క్రితం కురిసిన గాలి వానలో చిన్న విన్నమయ్యింది. గుడిసెలో పడుకుంటే ఏవైనా పురుగు బూసి విషపురుగులు కరిస్తే చనిపోతామన్న భయంతో పక్కవారి ఇండ్లలో రాత్రిపూట పడుకొని మళ్ళీ ఉదయం తన ఇంటికి వచ్చి హాలోగంజ్ కాసుకొని కడుపు నింపుకుంటుంది. ఈ ప్రభుత్వమైనా నాకు ఇల్లు ఇస్తారా నా కొడుకుకు పింఛని వస్తుందా అంటూ వేడుకుంటుంది. కంటోల్లు కరెంటు బిల్లులు కట్టమని ఇంటికి వస్తే 3000 రూపాయలు కట్టినానని అయినా మళ్ళీ బిల్లు పెట్టాలని అంటున్నారని తెలిపింది. ప్రజా పాలనలో దరఖాస్తు కూడా చేశానని జీరో బిల్లు రావడం లేదని ఈ గుడిసెకు ఇంకా కరెంటు బిల్లు కట్టాల్నా? పెద్ద పెద్ద ఇల్లకేమో జీరో బిల్లులు ఇస్తున్నారు నా గుడిసెకేమో కరెంటు బిల్లులు చెల్లించాలని అంటున్నారు. నా గుడిసెకు జీరో బిల్లు రాదా సారు? ఒక్క బుగ్గ ఉన్న గుడిసెకు కరెంటు బిల్లు కట్టాల్నా సారు? అని బోరున విలపించింది. దుబ్బావ్వకు పాసుబుక్కు లేదు రికార్డులో లేదు ఎన్నిసార్లు ఎమ్మార్వో ఆఫీస్ కు తిరిగిన సమస్య తీరలేదు ఈ ప్రభుత్వమైనా నాకు దారి చూపుతోందా నా సమస్యలు పరిష్కారం అవుతాయా అని వేడుకుంటుంది.

## అంబేద్కర్ జయంతి ర్యాలీని జయప్రదం చేయాలి



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి : అంబేద్కర్ జయంతి ర్యాలీని జయప్రదం చేయాలని, ర్యాలీ కరపత్రం ఆవిష్కరించిన ఉత్సవ కమిటీ నాయకులు పిలుపు నిచ్చారు. ప్రపంచ మేదావి ,భారతరత్న రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్బంగా సంగారెడ్డి పట్టణంలో మహార్యాలీ నిర్వహిస్తున్నటు అంబెద్కర్ ఉత్సవ కమీటీ చైర్మన్ రామారావు తెలిపారు. 14వ తేది ఆదివారం రోజున అంబేద్కర్ జయంతి సందర్బంగా సంగారెడ్డి పట్టణంలోని పీఎస్ఆర్ గార్డెన్ నుంచి సాయంత్రం 4.30 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని, దానిని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. పి.ఎస్. ఆర్ గార్డెన్స్ నుండి పాత బస్టాండ్ వద్ద గల డా బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు. ఈ ర్యాలీకి వివిధ గ్రామాలు ,తండాలు, మండలాలల్లో ఉన్నటువంట పెద్దలు యువజన సంఘాల నాయకులు ,విద్యార్థులు ,మహిళలు ,అధికారులు ,మేదావులు ,కవులు, కళాకారులు,కార్మికులు ,కర్షకులు, ఇలా ప్రతి ఒక్కరు తమ వంతుగా మహా ర్యాలీలో పాల్గొని మన డా. బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా మీరంతా కలిసి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గ ప్రసాద్ ,బి అశోక్ ,అనిల్ పవన్ ,నందకిషోర్, శ్రీహరి, సుమన్ ,రాజు నాయక్, ప్రమోద్ పాల్గొన్నారు.

## హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్




ప్రజాపక్షం/కొండపాక : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో విఫలమైందని ప్రముఖ న్యాయవాది నాచారం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి అన్నారు.ఈ సందర్భంగా కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో యాదగిరి మాట్లడుతూ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అసత్యపు హామీలతో గద్దెనెక్కిందని అన్నారు.నాలుగు మాసాలు గడుస్తున్నా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను హామీలను అమలు చేయడం లేదన్నారు.వానకాలం పంటలకు 500బోనస్ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు.ఈసారి వడ్లను క్వింటాలకు 2660 రూపాయలు, ఎకరానికి 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని, మెదక్ పార్లమెంట్ సభ్యుడు వెంకట్రాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ముదిరాజ్ సంఘ సభ్యులు కొండపాక మండల అధ్యక్షుడు జీర్ర రాజు, మల్లికార్జున్, సున్నం భాస్కర్, చింతల భాస్కర్, ఆంజనేయులు, యాదగిరి, స్వామి, నాగరాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరుని అథిత్యం స్వీకరించిన కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి : ఇస్నాపూర్ ముత్తంగ క్రాస్ రోడ్డులో గల అభిమాని ఇంటికి నీలం మధు ముదిరాజ్ వెళ్లి అభిమాని అతిథ్యాన్ని స్వీకరించారు. పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని ఇస్నాపూర్ ,ముత్తంగి క్రాస్ రోడ్డుకు చెందిన అభిమాని సోఫీయస్ ఆహ్వానం మేరకు గురువారం మెదక్ ఎంపి అభ్యర్థి నీలం మదు ముదిరాజ్ అతని ఇంటికి వెళ్లి అతిథ్యం స్వీకరించారు. ఈ సందర్బంగా అభిమాని కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుబాకాంక్షలు తెలిపారు. అనంతరం పీర కుర్మా సేవించి భోజనం కూడా చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ ,అశోక్, ఎండి మునీర్ , ఉద్దీన్, ఎండి గౌస్ ఉద్దీన్, మదస్లల సోఫియాస్, షబీల్,పారుఖ్ ,సోహైల్, అహ్మద్, జహీంగార్ ,సమీర్, ఇమ్జియాజ్, నసీర్, యాసీన్, సాబెర్, సక్లె మోయిన్ ఆస్లా బాద్‌షా తదితరులు పాల్గొన్నారు.

# 15న జరిగే పార్లమెంట్ స్థాయి సదస్సును విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఈ నెల 15న పరకాల లో జరిగే పార్లమెంటు స్థాయి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సదస్సును విజయవంతం చేయాలని ఎంఎస్పి జాతీయ నేత, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ వేల్పుల సూరన్న పిలుపునిచ్చారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం ఎస్పీ జాతీయ నేత భూపాల్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ వేల్పుల సూరన్న హాజరై మాట్లాడుతూ పరకాలలో జరిగే తెలంగాణ పార్లమెంట్ స్థాయిలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల కార్యకర్తల సదస్సును పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కార్యకర్తలకు దీక్షా నిర్దేశం చేశారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం కడియం శ్రీహరి తెలుగుదేశం పార్టీలో ఉన్నపుడు మాదిగలకు అన్యాయం చేశారని, తర్వాత టిఆర్ఎస్ పార్టీకి చేరి మాదిగ మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్ పార్లమెంట్ ఎమ్మెల్యే సీట్లలో అన్యాయం చేశాడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో దొమ్మడి సాంబన్నకు అన్యాయం చేశాడన్నారు. కడియం శ్రీహరి నీవు నైతిక విలువలతో ఆత్మగౌరవంతో ఉన్న వ్యక్తి అయితే నీ బిడ్డకు టికెట్ వద్దని కాంగ్రెస్ పార్టీలో సీనియర్ అయిన దుమ్మాటి సాంబయ్య కు ఇవ్వాల్సిందని, అప్పుడే నీకు నైతిక విలువలు ఆత్మగౌరవ విలువలు ఉన్నట్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్ గాజుల బిక్షపతి మాదిగ, హనుమకొండ జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్, మాదిగ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు బొల్లి బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఎర్ర భద్రయ్య మాదిగ, నోముల రాజు మాదిగ, కుమార్ మాదిగ, రాజు పాల్గొన్నారు.



## పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా మూడవ రోజు శుక్రవారం రోజున ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా చేపట్టారు. పెద్దమ్మతల్లి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదిరాజ్ సంఘ సభ్యులు రఘునందన్ రావును శాలువాతో సన్మానించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు వేలేటి రామ్మోహన్ శర్మ, విశ్వేశ్వర శర్మ,జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల ఇంచార్జి బాలరాజ్, శంకర్ గౌడ్, రాజిరెడ్డి, జాల పోచయ్య, జిపి స్వామి, బొమ్మెన మల్లేశం,శంకర్ యాదవ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పంజా బాబు, కోశాధికారి రెడ్డి రాకేష్, సంఘ పెద్దలు పంజా మహేందర్,పంజా శ్రీనివాస్, మాసుల సత్తయ్య, పున్న వెంకటస్వామి, శ్రీనివాస్, గేరిగంటి బాబు,నర్సింలు,జాల రవి, తమ్మలి రమేష్ పంజ నగేష్,భాను ప్రసాద్, పంజా బాలయ్య, ప్రశాంత్, కరుణాకర్, మాసుల కృష్ణ, రాజు పాల్గొన్నారు.

## భక్తి మార్గంలో నడిస్తే రాజమార్గం



**ప్రజాపక్షం/టేక్మాల్ :** దైవ మార్గంలో ప్రతి ఒక్కరు నడిస్తే రాజా మార్గం అదే వస్తుందని శ్రీశైల సద్గురు పండితులు అన్నారు. శుక్రవారం మండలంలోని పల్వంచ గ్రామ శివారులో వైభవోపేతంగా కుంభభిషేకం మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పిఠాడిపతులు హాజరైయ్యారు. అననంతరం కేతాకీ సంగమేశ్వర స్వామి కి,మహమంగళ హారతి,జాగత్గురు పాదపూజా హేట్టహసంగా నిర్వహించారు. అనంతరం శ్రీశైలం పిఠాధిపతి మాట్లాడుతూ దైవ మార్గంను నమ్మినవాడు ఎప్పుడు రాజ మర్గం వెతుకుంటూ వస్తుందని తెలిపారు. పది సంవత్సరాలనుండి ప్రాజలకు అందుబాటులో ఉండి సేవలను అందించానని గుర్తుచేశారు. తనను గెలిపిస్తే జహిరాబాద్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బిజెపి కార్యకర్తలు విరాలింగయుతు సభ్యులు ఉన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ లో ఎగిరేది గులాబీ జెండానే



**ప్రజాపక్షం/జహీరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడలేని విదంగా అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేసినప్పటికీ కొన్ని కిందిస్థాయి తప్పుల వల్ల రాష్ట్రంలో కొద్దితేడాతో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తైనప్పటికి 6 హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, జహీరాబాద్ పార్లమెంట్ నుంచి తనని గెలిపిస్తే నిమ్జ్ కోసం పోరాడి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి శయశక్తుల కృషి చేస్తానని జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మణిక్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో 2023 ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి ఎన్నికల్లో గెలిచి ఆరు హామిలు అమలు చేయకుండా ప్రజలను ముంచెత్తుతుందని, బీఆర్ఎస్ పార్టీ నుంచి రెండుసార్లు ఎంపీగా పోటీచేసి గెలిచి రాత్రికి రాత్రి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరి మళ్ళీ ఎన్నికల్లో గెలిపించాలని కోరుతున్నారని, బీజేపీ అభ్యర్థి బిబి పాటిల్ జహీరాబాద్ నియోజకవర్గం కోసం ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఓడించాలని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మణిక్ రావు, ఎన్నికల సమన్వయకర్త దేవీప్రసాద్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎరువుల నారోత్తం, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు నర్సింలు యాదవ్, ఏం ఏ వాహిద్, సర్పంచులు జంగిలి రవికిరణ్, మచికొడుకు నర్సింలు, రాజశేఖర్ యాదవ్ కవంపల్లి, రమేష్ సాగర్, మద్రి, రమేష్ కొత్తూర్, సీనియర్ నాయకులు మొహమ్మద్ అబ్దుల్ కలిమ్, మ్యాథరి ఆనంద్, ఎంపిటిసి ప్రతినిధులు అబ్దుల్ హన్నాన్ జావిద్, నాగన్ గారి సంపత్ కుమార్, నాయకులు సాయి ప్రణీత్ రెడ్డి, వాజిద్ పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ



**ప్రజాపక్షం/కొల్చారం :** నర్సాపూర్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ సన్నాహ సమావేశానికి కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున బయలుదేరారు. శుక్రవారం మధ్యాహ్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులూరి మల్లేశం గౌడ్, సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్, గోవర్ధన్, మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు సన్నాహ సమావేశానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కొల్చారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కొల్చారం మండలానికి ఒక డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన పాపానలేదని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు లేనిపోని మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నోటికి వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు సవాల్ విసిరారు. అలాగే బిజెపి ప్రభుత్వం జైశ్రీరామ్ అనే నినాదంతో ప్రచారం చేస్తున్నారని, రాముడు అంటే అందరివాడు కులాల కతీతంగా బిజెపి నాయకులు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏది ఏమైనాప్పటికీ మన మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మన అందరిపై ఉందని మల్లేశం గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల కంటే ఇప్పుడు వచ్చే ఎంపీ ఎన్నికల్లో కొల్చారం మండలం నుంచి భారీ మెజార్టీ కాంగ్రెస్ పార్టీకి తీసుకురావాలని, ప్రతి కార్యకర్త సైనికుల పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మదన్నను గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నే శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఆశన్న గారి శ్రీశైలం, మధుసూదన్ రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల పరిధిలో రైలాపూర్ ఫంక్షన్ హాల్ లో కౌడిపల్లి కొల్చారం చెలిప్చెడ్ మండలాల బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఎంపీ ఎన్నికలలో ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్త నెల రోజులు కష్టించి పనిచేస్తే గెలిచిన తర్వాత మీకు ఐదు సంవత్సరాలు నేను సేవ చేస్తానని ఆ సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కలెక్టర్ గా జైన్ కలెక్టర్ గా ఆర్డీవో గా సేవలందించాలని ఈ ప్రాంత ప్రజల కష్ట సుఖాలు తెలిసిన వ్యక్తిని అని గెలిచిన వెంటనే 100 కోట్ల ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద విద్యార్థుల చదువుకు ఖర్చు పెట్టడం జరుగుతుందని పేద ఆడపిల్లల కోసం ఫంక్షన్ హాల్ నిర్మించి ఒక రూపాయికి అద్దెకివ్వడం జరుగుతుందని కాంగ్రెస్ బిజెపి పార్టీలతో ఒరిగేదేమీ లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల పార్టీ అధ్యక్షులు రామ గౌడ్, గౌరీ శంకర్, అశోక్ రెడ్డి, కౌడిపల్లి ఎంపీపీ అధ్యక్షులు రాజు నాయక్, వైస్ ఎంపీపీ నవీన్, సిడిసి మాజీ చైర్మన్ దుర్గారెడ్డి, కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్, శివంపేట ఎంపీపీ హరికృష్ణ, జెడ్పిటిసిలు కవిత అమర్సింగ్, కొల్చారం జడ్పిటిసి మేఘమాల సంతోష్, జడ్పీ కాప్షన్ మెంబర్ మన్సూర్, జిల్లా మాజీ గంధాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, లేబర్ బోర్డు మాజీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగయపల్లి గోపి నాయకులు మహిపాల్ రెడ్డి, కాంతారావు నైకోటి రాజు, ఎంపిటిసి ల ఫోరం అధ్యక్షులు ప్రవీణ్, రైలాపూర్ ఎంపీటీసీ స్వప్న కిషోర్ గౌడ్, శివన్న, సంజీవ్, ప్రతాప్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో 70 క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట శరభేశ్వరాలయం దేవాలయం పరిధిలోని షటర్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 70 క్వింటల్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు టూ టౌన్ సిఐ ఉపేందర్ తెలిపారు. పట్టణానికి చెందిన అడ్డి వ్యాపారి 70క్వింటళ్ల బియ్యం కొనుగోలు చేసి అక్రమంగా నిల్వ ఉంచినట్లు నమ్మదగిన సమాచారం దాడి చేసి 70క్వింటళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. నిందితుడు ఆశోక్ పరారిలో ఉన్నారరన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి :** ఇటీవల పట్టణానికి చెందిన రిటైర్డు హెడ్‌మాస్టర్ ఆకుల బాలయ్య ఆనారోగ్యంతో మృతిచెందగా మాజీ మంత్రి హరీష్‌రావు శుక్రవారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే పట్టణంలో నాయకం వెంకటలక్ష్మి ఆనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. ఆనంతరం నంగునూర్ మండలం ముండ్రాయి గ్రామానికి చెందిన యువజన విభాగం అధ్యక్షులు జగదీశ్ మృతిపట్ల హరీష్‌రావు తీవ్ర దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. జగదీశ్ మృతిపట్ల సంతాపం తెలిపారు. జగదీశ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, భూపేశ్, చిన్నా తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ బందోబస్తు మధ్య ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూమి పూజ..

రద్దు చేయాలని గ్రామస్తుల నిరసన..

**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండల పరిధిలోని నర్సింహులపల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి కంపెనీ అధికారులు శుక్రవారం పోలీస్ బందోబస్తు మధ్య భూమి పూజ చేశారు.విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఫ్యాక్టరీ నిర్మానీనాన్ని రద్దు చేయాలని నినాదాలు చేస్తు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఫ్యాక్టరీ నిర్మాణం చేపడితే ఇక్కడి వాతవరణం కాలుష్యమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షనమే సంబంధిత అధికారులు ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని కోరారు.అనంతరం ఫ్యాక్టరీ డైరెక్టర్ నరేష్ కుమార్ గ్రామస్తులతో మాట్లాడారు గ్రామస్తుల నిర్ణయం మేరకే ఫ్యాక్టరీ నిర్మాణాన్ని చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీతకార్మికుడు మృతి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కాసగోని బాలాజీ (63) అనే గీతకార్మికుడు శుక్రవారం తాటిచెట్టు పైనుండి కిందపడి మృతి చెందాడు. ములుకనూరు ఎస్ఐ సాయిబాబు తెలిపిన వివరాల మేరకు బాలాజీ ఉదయం రోజులాగే కల్లు గీసేందుకు తన ఇంటి ముందు తాటిచెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు కాలుజారీ చెట్టు పైనుండి కిందపడడంతో అక్కడే ఉన్నా భార్య కేకలు వేసింది. చుట్టు పక్కలవారు వచ్చి 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతిచెందాడు. మృతుని భార్య కాసగోని సులోచన ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపాడు.

## 16న మాజీ ముఖ్యమంత్రి పర్యటన

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఈ నెల 16వ తేదిన తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు జిల్లాలో పర్యటించనున్నారు. సుల్తాన్ పూర్ శివారు, సింగూరు చౌరస్తా ఆవరణంలో మాజీ ముఖ్య మంత్రి బహిరంగ సభలో ప్రసంగనున్నారు. ఈ సందర్భంగా సభ స్థలాన్ని నేడు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి జైపాల్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈయన నిర్మాహకులకు పలు సూచనలు చేశారు. సభకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసాల బుచ్చి రెడ్డి పాల్గొన్నారు.